క్లుప్తంగా

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

మాచర్ల: పట్టణంలోని అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం వివిధ సేవా, ఆధ్యాత్మిక కేంద్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పలు ప్రాంతాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించి యోగా ప్రాధాన్యత గురించి వివరించారు. అందులో భాగంగా రామకృష్ణ సేవా సమితి, సొసైటీ కాలనీలోని సత్యసాయి విద్యా కేంద్రం, పలు పాఠశాలలు, కళాశాలలో యోగా దినోత్సవాన్ని జరపనున్నారు. పిడబ్ల్యూడి కాలనీలోని హరేకృష్ణ ఆశ్రమంతో పాటు వివిధ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

మారిన వాతావరణం

మాచర్ల: ఎండల తీవ్రతతో అల్లాడుతున్న మాచర్ల ప్రాంత ప్రజలు ఒక్కసారిగా మంగళవారం మధ్యాహ్నం నుంచి వాతావరణంలో మార్పులు రావడంతో హమ్మయ్య వర్షం వస్తోందని హర్షం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 2గం''ల వరకు ఎండలు భగభగ మండాయి. అంతలోనే వాతావరణం మారి మబ్బులు పట్టి స్వల్పంగా చినుకులు పడ్డాయి. నైరుతి ఋతు పవనాల ప్రవేశంతో వాతావరణం మారి వర్షాలు వచ్చే సూచన కనబడడంతో ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దాదాపుగా రెండు నెలలుగా మండుటెండల్లో మలమల మాడుతున్న ప్రజలు వాతావరణ మార్పుతో ఆనందపడుతూ రాబోయే కాలంలోనూ మరింత వాతావరణం మారి ఎండల నుంచి రక్షించాలని ప్రజలు కోరుకుంటూ మారిన వాతావరణానికి సంతోషపడుతున్నారు.

రేపు మాడుగులలో గడప గడపకు మన ప్రభుత్వం

గురజాల : మండల పరిధిలోని మాడుగుల గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ అన్నారు. సాయంత్రం 4గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లోని రెంటచింతల-7(జనరల్), జెట్టిపాలెం-1 (బిసి-డి), పశర్లపాడు-3(ఎస్సీ) అంగన్వాడీ కేంద్రాల్లో సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అంగన్వాడీ సూపర్ వైజర్ ఎం.జ్యోతి మంగళవారం తెలిపారు. దరఖాస్తు చేయు అభ్యర్థినులు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 2023 జూలై 1వ తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. అభ్యర్థిని తప్పనిసరిగా స్థానికురాలై ఉండాలని, ఖచ్చితంగా వివాహితురాలై గ్రామానికి కోడలై ఉండాలన్నారు. దరఖాస్తు, సంబంధిత ధృవ పత్రాలు నకలతో ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5గం.లోపు సమగ్ర శిశు అభివృద్ధి పథకం అధికారి మాచర్ల వారి కార్యాలయంలో స్వయంగా అందచేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభ్యర్థుల ఎంపిక రిజర్వేషన్ కేటగిరి వారిగా జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు శిశు అభివృద్ధి పథకము అధికారిణి ఐసిడిఎస్ ప్రాజెక్టు మాచర్ల కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

వ్యక్తి ఆత్మహత్య



దాచేపల్లి : అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం జరిగింది. మండలంలోని శ్రీనగర్‌కు చెందిన బద్దెల ఏడుకొండలు(48) అప్పుల బాధతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మృతుడు ఏడుకొండలు 10 ఎకరాల పొలాన్ని సాగు చేస్తున్నాడు. ఇందులో 2.50 ఎకరాల సొంత పొలం, 7.50 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. పంట దిగుబడులు తగ్గిపోవడంతో అప్పులు పెరిగాయి. ఈ క్రమంలో ఇంట్లో నుంచి మంగళవారం తెల్లవారు జామున పురుగుల మందు తనవెంట తీసుకెళ్లి పొలంలో తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలపడంతో పొలం వద్దకు వెళ్లి చూడగా అప్పటికే మృతి చెంది ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ సంధ్యారాణి ఘటనా స్థలానికి వెళ్లి ఏడుకొండలు మృతదేహాన్ని పరిశీలించారు. ఏడుకొండలు తాగిన పురుగుల మందు డబ్బాను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య కోటమ్మ, కుమారులు బ్రహ్మం, శివతేజ ఉన్నారు.

ఇంటింటా నవరత్నాల వెలుగులు

గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, నాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నవరత్నాల పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నిండాయని వైఎస్సార్ సీపీ ప్రభుత్వ నేతృత్వంలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందని గురజాల శాసన సభ్యుడు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని మోర్జంపాడు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు మంగళవారం నిర్వహించారు. బీసీ కాలనీ, గంగతోట, ఎస్సీ కాలనీ, మెయిన్ బజార్‌ల నందు కార్యక్రమం చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమాన్ని వివరిస్తూ, బ్రోచర్లను అందించారు. ప్రజల్ని సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యలను నమోదు చేసుకుని, త్వరగా పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నిస్వార్థ పాలన ఆయనకే సాధ్యమన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండే విధంగా కోట్ల రూపాయల వ్యయంతో గ్రామ సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలును, వెల్‌నెస్ సెంటర్లను నిర్మించి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లచే క్షేత్రస్థాయిలో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. టీడీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్న ఎన్నికల్లో ఓటమి తథ్యమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ కార్యక్రమాలను కాపీ కొడుతూ అమలు కానీ మేనిఫెస్టోను విడుదల చేసి, ప్రజల్ని మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రజలు చంద్రబాబును నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. అన్యాయ, అక్రమాలు, దౌర్జన్యాలకు మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కేరాఫ్‌గా నిలిచారని, అందుకే నియోజకవర్గ ప్రజలు చీత్కరించారని, గ్రామాల్లో విద్వేషాలు సృష్టించడానికే పల్లెనిద్ర, గ్రామ పర్యటనలు చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం కనుకనే ధైర్యంగా ప్రతి గడపకూ వెళ్లి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఏం కావాలో అడిగి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, జెడ్పీటీసీ శివా యాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, గ్రామ సర్పంచ్ భవనగిరి కృష్ణవేణి నరసింహ, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారం బ్రహ్మారెడ్డి , ఎంపీటీసీ మంగి మంగమ్మ శివరామయ్య, వైస్ ఎంపీపీలు నన్నే, లక్ష్మయ్య, మండల యూత్ కన్వీనర్ మద్దు ప్రసాద్, మాజీ యూత్ కన్వీనర్ జిలుగు వెంకట నరసింహారెడ్డి, సచివాలయ కన్వీనర్లు వివేకానందరెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, వీర్నాల బాల కోటేశ్వరావు, జంగమయ్య, ఎంపీడీఓ ప్రసాదు, తహసీల్దారు ప్రసాద్, పీఆర్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఈఏ సురేష్, మాజీ ఎంపీటీసీలు అడకా సాంబయ్య, మండల నాయకులు షైదా, ఆవుల నరసింహారెడ్డి ,గ్రామ నాయకులు బాదం ప్రసాదరెడ్డి , ప్రతాప్‌రెడ్డి, మేడగం సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, మద్దు వెంకటేశ్వర్లు, మరియదాసు, వెంకయ్య నాయక్, కొండ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఇంటికి న్యాయం జరిగేలా చూడాలి

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

పిడుగురాళ్ల: అర్హులైన ప్రతి ఇంటికి న్యాయం జరిగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలోని సత్యసాయి బాబా కల్యాణ మండపంలో వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వలంటీర్ తనకు కేటాయించిన ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో అప్లికేషన్ నమోదు చేసుకోవాలని, దానిలో ఎవరికైతే ఏ సమస్య ఉందో ఆ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రోగ్రాంకు స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఈ గ్రూప్‌లను ఏర్పాటు చేసి ఈ నెల 22వ తేదీ నుంచి ప్రతి సచివాలయం ఒక రోజు కేటాయించుకుని ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాల్సిందేనని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మీ, కౌన్సిలర్లు అన్నెం పద్మావతి, జడ సురేంద్ర, కత్తెరపు వాసుదేవరెడ్డి, మాదాల కిరణ్‌కుమార్, గుర్రం అప్పిరెడ్డి, అబ్దుల్లా, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు తదితరుల పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు



గురజాలలో మండల విద్యా వనరుల కేంద్రం

గురజాల : రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో పలు సంస్కరణలు తీసుకువచ్చి విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చింది. ప్రతి పేద విద్యార్థికి మెరుగైన విద్యనందించాలనే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారు. అమ్మ ఒడి పథకం, నాడు-నేడు పథకం ద్వారా కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను మార్చి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు, జగనన్న విద్యా కానుక ద్వారా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, ఈ విదంగా 8 రకాల వస్తువులను విద్యార్థులకు అందచేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు మార్పులు తీసుకువచ్చారు. అదే విధంగా ప్రతి మండలానికి ఇద్దరూ ఎంఈఓలను ఏర్పాటుచేసి విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని మరో సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని మండలానికి మరొక ఎంఈఓను కేటాయించారు. పక్కా పర్యవేక్షణ గతంలో మండల విద్యాశాఖాధికారిగా ఉండే వారు కార్యాలయంతో పాటు పాఠశాలలను మానిటరింగ్ చేస్తూ ఉండేవారు, అంతేకాకుండా నాడు-నేడు పథకం పర్యవేక్షణ, మధ్యాహ్న భోజన నిర్వహణ పర్యవేక్షించేవారు. ఈ విధంగా పనిభారం పెరిగిపోయేది. ఇప్పుడు నూతనంగా ఎంఈఓ -2పోస్టు నియామకం చేపట్టారు. దీంతో పనిభారం తగ్గడంతో పాటు పాఠశాలలను పక్కాగా పర్యవేక్షించడం ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయవచ్చని పలువురు అంటున్నారు. విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లుగా ఉందని పలువురు భావిస్తున్నారు.

జగనన్న సురక్షను విజయవంతం చేద్దాం

ఆర్‌డిఓ అద్దెయ్య



మాట్లాడుతున్న ఆర్‌డిఓ అద్దెయ్య

మాచర్ల రూరల్: అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందనివారికి నవరత్నాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని గురజాల ఆర్‌డిఓ కె అద్దెయ్య కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జులై 1 నుంచి ఆగస్టు వరకు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు ఎవరెవరికి అందడం లేదో గుర్తించాలన్నారు. జనన, ఆధాయ ధృవీకరణ పత్రాలు ఎవరెవరికి అవసరమో జాబితా తయారు చేయాలన్నారు. జగనన్న సురక్ష పథకం పై సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.

మండలాల్లో రీ సర్వే వేగవంతం...

జగనన్న భూ రీసర్వే కార్యక్రమం మండలంలో విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడు మండలాల్లో దాచేపల్లి, రెంటచింతల, గురజాల గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు జరుగుతున్నట్లు చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి రిజిస్ట్రేషన్ వాల్యూ రెండున్నర రెట్ల సొమ్మును వారి ఖాతాలలో జమ చేసినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి రమేష్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ లు బత్తుల వాణి, షేక్ బాషా, ఆర్‌ఐలు నిమ్మల శ్రీను, ఫణీంద్రలున్నారు.

సీసీఆర్‌సీ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

మండల వ్యవసాయాధికారిణి సంధ్యారాణి



రైతులకు సీసీఆర్‌సి కార్డులను అందజేస్తున్న వ్యవసాయాధికారిణి

గురజాల : కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సి కార్డులను పొందాలని వాటి ద్వారా లభించే పథకాలను పొంది సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి ఎం సంధ్యారాణీ సూచించారు. మండల పరిధిలోని మాడుగుల గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు అందరు సీసీఆర్‌సి కార్డులను పొందాలని వాటి ద్వారా మద్దతు ధర, క్రాప్ ఇన్సురెన్సు, ఇన్‌పుట్ సబ్సిడి, వంటివి లభించడం జరుగుతుందన్నారు. ఈ క్రాప్ బుకింగ్ కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్డులను ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఓసీ వంటి సామాజిక వర్గాలు అందరూ పొందవచ్చన్నారు. సీసీఆర్‌సి కార్డుల పొందాలనే వారు విధిగా సచివాలయం సిబ్బంది , రైతు భరోసా కేంద్రాలు, వీఆర్వోలను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, వీఏఏలు అబ్దుల్లా, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దుర్గిలో తాగునీటి సమస్యకు పరిష్కారం



నూతన బోరుకు శంకుస్థాపన చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో జంగాల కాలనీ, మాచర్ల రోడ్డు పరిసర ప్రాంతాలలో తాగునీటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు సమస్యను ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి స్థానిక వైఎస్సార్ సీపీ నేత చింతా నరసింహారావుకు సమస్యను వివరించి పరిష్కారం దిశగా నూతన బోరును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, జెడ్పీటీసి శెట్టిపల్లి యలమంద, బోరు వాహనానికి కొబ్బరికాయ కొట్టి నూతన బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయపాటి మాణిక్యం, వైఎస్సార్ సీపీ నేతలు యకటీల బుచ్చిబాబు, చింతా రామకృష్ణ, చింతా రామకృష్ణ, కటకం గోపాల్, చలవాది సత్యనారాయణ, తురక శ్రీను, శెట్టిపల్లి కోటేశ్వరరావు, రాజు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలపై అధికారుల సమీక్ష



దాచేపల్లి : ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని ఎంపీపీ కటకం జయశ్రీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది సమీక్ష సమావేశం జరిగింది. గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష జరిపి సమస్యలపై చర్చించారు. ఎంపీపీ జయశ్రీ మాట్లాడుతూ..ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలని, కులం, మతాలు, రాజకీయాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ..గ్రామాల్లో కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని, పీహెచ్‌సీలో కుక్కకాటు వాక్సిన్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ఎం. శోభారాణి, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, ఈఓపీఆర్డీ జోషిరాజు, ఏఈ శ్రీనివాసనాయక్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

పీడీ బాలు నాయక్



గురజాల : మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని స్వయం సహాయక సంఘాల పీడీ బాలు నాయక్ సూచించారు. స్థానిక శ్రీ పాటపాటేశ్వరి అమ్మవారి దేవాలయం కల్యాణ మండపంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు కలిసి లక్ష్యాలను అధిగమించాలన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా మహిళలు ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిబ్బంది బ్యాంక్ లింకేజ్ ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని తెలిపారు. జగనన్న తోడు వీఓల వారీగా వంద శాతం ఈ నెల 25వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూత ద్వారా గేదెలు, ఆవులు, మేకలు, గొర్రె పిల్లలు కొనుగోలు చూసి మహిళలకు అందించాలన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను జీవనోపాధుల ద్వారా అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను సంఘాలకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ గబ్రూనాయక్, బ్యాంక్ మేనేజర్‌లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు ముత్తమ్మ, హనుమంతునాయక్, శ్రీలక్ష్మీ,స్త్రీనిధి ఏజీఎం చిన్న బుల్లయ్య,స్త్రీ నిధి మేనేజర్ అనూష, ఎంపీడీఓ ఆర్ ఫణికుమార్ నాయక్, తదితరులున్నారు.

మండల విద్యా శాఖాధికారిగా శ్రీధర్

మాచవరం: మండల విద్యా శాఖాధికారిగా డి.శ్రీధర్ నియమితులయ్యారు. జిల్లా విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గురజాల మండల మాడుగుల జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఎంఈఓగా ఇక్కడకు బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయన్ని కలిసి అభినందనలు తెలియజేశారు.

ప్రజల అవసరాలపై దృష్టి పెట్టాలి

ఎంపీపీ దాసరి చౌడేశ్వరి



మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి

రెంటచింతల: గ్రామాల్లో ప్రజల అవసరాలపై, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది కలిసి సమష్టిగా కృషి చేసినప్పుడే గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడంతో పాటు ఆయా గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లోని ప్రజలకు క్షేత్రస్థాయిలోనే మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తమతమ పరిధిలో ఎవరైన గ్రామ వలంటీర్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అర్హులైన వారికి అందచేయకుండా నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వారిని తొలిగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అంధించేందుకు స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బంది కృషి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఆమె కోరారు. ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. కార్యదర్శులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభలకుండా ముందు జాగ్రత్తచ్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు గ్రామాల్లో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేసి గ్రామాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఈఓపీఆర్డీ రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసరావు, ఏపీఓ జయచంద్ర, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓ-2 బాధ్యతలు చేపట్టిన శివ నాగేశ్వరరావు



శివ నాగేశ్వరరావును సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

రెంటచింతల: రెంటచింతల మండల నూతన ఎంఈఓ- 2 యనముల శివ నాగేశ్వరరావు మంగళవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. నూజండ్ల మండలం పెద్దనాగిరెడ్డి పల్లి గ్రామంలో గ్రేడ్- 2 హెచ్‌ఎంగా పనిచేస్తున్న శివ నాగేశ్వరావును పదోన్నతిపై రెంటచింతల ఎంఈఓ-2గా నియమిస్తూ ఆర్‌జేడి సుబ్బారావు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా శివ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. అనంతరం యూటీఎఫ్ మండల శాఖ నాయకులు, ఉపాధ్యాయులు శివ నాగేశ్వరరావును దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు విజేవి రాజ్‌కుమార్, డా.ఎంబి చిన్నమ్మ, జి.లింగారెడ్డి, ఎస్‌వి వసంతకుమారి, రోమిత, ఆర్.రాణి, ఎ.మేరి జోస్పినా, ప్రసాద్, కెవీఆర్, పిసీహెచ్ నాసరయ్య, వెన్నా బిచ్చిరెడ్డి, గొర్రోజు రామాచారి, ఎవిఎస్ వీరయ్య తదితరులున్నారు.

బాలలను వెట్టిచాకిరి చేయిస్తే కఠిన చర్యలు తప్పవు

కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ ధనలక్ష్మి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

పిడుగురాళ్ల: బాలలను వెట్టిచాకిరి చేయిస్తే అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుదని పిడుగురాళల కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ జి. ధనలక్ష్మి తెలిపారు. పట్టణంలోని కార్మిక శాఖ కార్యాలయం వద్ద పల్నాడు సేవాధికార సంస్థ ఆదేశాలతో కార్మికశాఖ కమిషనర్ సహకారంతో పిడుగురాళ్ల మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ చిన్నారులచేత వెట్టిచాకిరి చేయిస్తున్న సంస్థల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే పిల్లల తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలను పాఠశాలకు పంపించి విద్యను అందించేందుకు అందరు ముందుకు సాగాలని కోరారు. చిన్నారులందరు విద్యా వంతులు అయితే మంచి సమాజాన్ని ఏర్పాటు చేయడంతోపాటు దేశాభివృద్ధికి తోడ్పడే అవకాశం దొరుకుతుందని తెలిపారు. కార్యక్రమంలో పిడుగురాళ్ల సహాయ కార్మిక అధికారి నాగరాజ, జిల్లా సోషల్ వెల్ఫేర్ చైల్డ్ ప్రొటెక్షన్ ఫోర్స్ అధికారి షేక్ అబ్దుల్ రసీద్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సబ్ ఇన్‌స్పెక్టర్ వైసీహెచ్ అల్లూరి రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, కమ్యూనిటీ హెల్త్ అధికారి వి. హర్షవర్ధన, అసిస్టెంట్ ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ ఎంవీవీ సుబ్రహ్మణ్యం, పారా లీగల్ వలంటీర్ ఎస్‌వీ కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌పోల్‌కు ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడి మృతి



ప్రమాదానికి కారణమైన రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్‌పై ఉన్న విద్యుత్ పోల్



మృతి చెందిన రాచూరి గోపి

పిడుగురాళ్ల: రోడ్డుకు అడ్డంగా విద్యుత్ పోల్ ఉండడంతో ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన పిడుగురాళ్ల మండలంలోని కామేపల్లి గ్రామ శివారులో జరిగింది. ఘటనకు సంబంధించి బంధువులు తెలిపిన వివరాల మేరకు..మాచవరం మండలం గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన రాచూరి గోపి(50) అప్పటి వరకు తన పొలంలో పొలం పనులు ముగించుకుని గంగిరెడ్డిపాలెం నుంచి బ్రాహ్మణపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా కామేపల్లి బైపాస్ వద్ద నుంచి మాచవరం వెళ్లే రహదారిలో ట్రాక్టర్‌పై విద్యుత్ స్తంభాలు పొలంలోకి తీసుకుని వెళ్తున్న క్రమంలో రోడ్డుకు అడ్డంగా విద్యుత్ పోల్స్ ఉండడంతో దిచక్ర వాహనంపై వస్తున్న గోపికి దగ్గరకు వచ్చేంత వరకు విద్యుత్ పోల్ కనిపించకపోవడంతో మొకానికి, గొంతుబాగంలో తీవ్ర గాయం కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య కృష్ణవేణితోపాటు ఆరు నెలల బాలుడు ఉన్నాడు. జరిగిన ఘటన తెలుసుకున్న మృతుని తాత శివరామయ్యతోపాటు బంధువులు ఘటనా స్థలానికి చేరుకుని గోపిని చూసి కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లిదండ్రులు మణి, శేషయ్యలు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లడంతో సమాచారం తెలుసుకుని వచ్చారు. సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్‌ఐ పవన్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పవన్‌కుమార్ పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్‌డేలో డా ప్రదీప్, హెచ్‌ఎం రామ్మోహన్, ఉపాధ్యాయులు

మాచర్ల రూరల్: మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆట పాటలతో విద్యనందించటమే కాకుండా పౌష్టికాహారాన్నా అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగ పర్చుకోవాలని మండల ఉపాధ్యక్షురాలు పరిమళ మనీషా, పీహెచ్‌సి వైద్యులు ఎన్ ప్రదీప్ కోరారు. మంగళవారం మండలంలోని జమ్మలమడక అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంను డా'' ప్రదీప్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారులకు సర్టిఫికెట్లు అందించి చిన్నారులకు బడి బాట పట్టేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని, కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను తీర్చిదిద్దుతున్న కేంద్రాల్లో తల్లిదండ్రులు తమ చిన్నారులను చేర్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీయుపి స్కూల్ హెచ్‌ఎం రామ్మోహన్ రావు, ఉపాధ్యాయులు జి మల్లేశ్వరి, ఎన్ చిలకమ్మ, నాగేంద్రం, మహిళా పోలీసులు నాగలక్ష్మి, కోటేశ్వరి, మంగమ్మ తదితరులున్నారు.